www.eenadupratibha.net

# BOARD OF SECONDARY EDUCATION (AP)

## SUMMATIVE ASSESSMENT – II

## TENTH CLASS TELUGU MODEL PAPER

## PAPER - II

| సమయం: 2 గం.45 ని. | పార్టు – A & B | గరిష్ఠ మార్కులు: 40 |
|---|---|---|

సూచన: i) మీకు ఇచ్చిన 2 గంటల 45 నిమిషాల్లో మొదటి 15 నిమిషాలు ప్రశ్నపత్రం చదువుకోవడానికి, మిగతా 2.30 గంటల సమయం జవాబులు రాయడానికి కేటాయించారు.

ii) పార్టు - A ప్రశ్నలకు జవాబుపత్రంలో సమాధానాలు రాయాలి.

iii) పార్టు - B ప్రశ్నలకు ప్రశ్నపత్రంలో జవాబులు రాసి, పార్టు - A జవాబు పత్రానికి జతచేసి ఇన్విజిలేటర్‌కు ఇవ్వాలి.

| సమయం: 2 గంటలు | పార్టు – A | మార్కులు: 30 |
|---|---|---|

**I. అవగాహన – ప్రతిస్పందన (30 మార్కులు)**

అ) కింది గద్యాన్ని చదివి, ఇచ్చిన వాక్యాల్లో తప్పొప్పులను గుర్తించండి. ఒప్పును √ తో తప్పును × తో సూచించండి. $5 \times 1 = 5$

హనుమంతుడు మహేంద్రగిరి శిఖరం మీద అడుగు పెట్టాడు. వానరులంతా చుట్టూ చేరారు. పెద్దలకు నమస్కరించాడు హనుమంతుడు. 'చూశాను సీతమ్మ'ను అని ప్రకటించాడు. అందరూ ఆనందించారు. లంకా ప్రయాణ విశేషాలను వారికి వివరించాడు మారుతి. అంగదుడు 'ఓ వీరులారా! సీతాదేవి జాడ తెలిసిన తర్వాత కూడా ఆమె లేకుండా శ్రీరాముడి దగ్గరికి వెళ్లడం సబబు కాదు. లంకకు వెళ్లి రావణుడిని చంపి, సీతను తీసుకుని శ్రీరాముడి వద్దకు వెళదామని' అన్నాడు. జాంబవంతుడు అంగదుడి మాటలను ఖండించాడు. శ్రీరామ, సుగ్రీవులు సీతను చూసి రమ్మన్నారే కానీ తీసుకురమ్మనలేదు. పైగా రావణుడ్ని సంహరిస్తానని శ్రీరాముడు ప్రతిజ్ఞ చేసి ఉన్నాడు. దానికి భంగం కలుగనీయకూడదన్నాడు. అందరం వెళ్లి జరిగిన విషయాలను నివేదిద్దామన్నాడు.

ప్రశ్నలు:

1. హనుమంతుడు సీతమ్మను చూశానని ప్రకటించాడు. ( )
2. మారుతి రావణుడిని చంపి సీతను తీసుకువద్దామన్నాడు. ( )
3. అంగదుడి మాటలను జాంబవంతుడు ఖండించాడు. ( )
4. శ్రీరామ, సుగ్రీవులు సీతను చూసి రమ్మనలేదు. ( )
5. రావణుడిని సంహరిస్తానని శ్రీరాముడు ప్రతిజ్ఞ చేశాడు. ( )

ఆ) **కింది గద్యాన్ని చదివి ఇచ్చిన పట్టికను పూరించండి.** $5 \times 1 = 5$

ఆణియము లేదా ఆణెము అంటే అచ్చ తెలుగు భాషలో 'దేశము' అని అర్థం. తెలుంగు + ఆణెము = తెలంగాణముగా ఏర్పడింది. వ్యవహారంలో తెలంగాణముగా, లేదా తెలంగాణగా పిలువబడింది. తెలుగు భాష, ద్రావిడ భాషా కుటుంబంలో భాగంగా దాదాపు క్రీ.పూ. మూడు, నాలుగు వేల ఏండ్ల క్రితం అశ్మక దేశం (నేటి నిజామాబాద్, ఆదిలాబాద్, మహారాష్ట్ర సరిహద్దు జిల్లాల నడిమి ప్రాంతం)లో ఆవిర్భవించిందని చరిత్రకారుల అభిప్రాయం. దేశీ ఛందస్సుల్లో సంస్కృత శబ్ద సంయోజనాన్ని వ్యతిరేకిస్తూ జాను తెనుగు అన్న నవ్యపద్ధతిలో కావ్యరచనను సోమన చేశాడు. 20వ శతాబ్దంలో ముడుంబై రాఘువాచార్యులు తెలంగాణములో కవులు పూజ్యము అని చేసిన వ్యాఖ్యకు సురవరం ప్రతాపరెడ్డి 354 మంది తెలంగాణ కవులతో 'గోల్కొండ కవుల సంచిక' అన్న గ్రంథాన్ని రూపొందించారు. ఆధునిక కాలంలో రుబాయ్, గజల్ ప్రక్రియలను దాశరథి ప్రవేశపెట్టగా సినారె, తిరుమల శ్రీనివాసాచార్యులు సుసంపన్నం చేశారు.

www.eenadupratibha.net

| | | |
|---|---|---|
| **6.** | ఆణెము అంటే | |
| **7.** | ద్రావిడ భాషా కుటుంబంలోనిది | |
| **8.** | అశ్మక దేశం | |
| **9.** | జాను తెలుగులో కావ్య రచన | |
| **10.** | గోల్కొండ కవుల సంచిక | |

**ఇ) కిందివాటిలో ఏదైనా ఒక పద్యాన్ని పాదభంగం లేకుండా పూరించి, సొంత మాటల్లో భావం రాయండి.** **1 × 5 = 5**

**11.** కులమున్ రాజ్యమున్....వదాన్యోత్తమా

**(లేదా)**

పొత్తంబై కడునేర్పుతో హితము.. దగన్ శ్రీ లొంక రామేశ్వరా!

**ఈ) కింది పద్యం చదివి అర్థం చేసుకుని, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **5 × 1 = 5**

అల్పుడెపుడు పల్కు నాడంబరముగాను
సజ్జనుండు పల్కు చల్లగాను
కంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునా
విశ్వదాభిరామా! వినుర వేమ!

ప్రశ్నలు:

**12.** అల్పుడు మాట్లాడే తీరు ఎలాంటిది?

**13.** చల్లగా పలికేదెవరు?

**14.** కనకం అంటే అర్థమేమిటి?

**15.** ఏది ఎక్కువ మోగుతుంది?

**16.** పై పద్యానికి మకుటం ఏమిటి?

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత

**కింది వాటిలో ఏవైనా రెండు ప్రశ్నలకు జవాబులు రాయండి.** **2 × 5 = 10**

**17.** మాతృభాష గొప్పతనాన్ని తెలిపేలా ఇద్దరు మిత్రుల మధ్య సంభాషణ రాయండి.

**18.** తెలంగాణ వీరుల త్యాగాలను గుర్తు చేస్తూ వచన కవిత రాయండి.

**19.** ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా నిర్వహించిన వ్యాస రచనలో మీ పాఠశాల విద్యార్థికి రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి వచ్చింది. ఆ విద్యార్థిని అభినందిస్తూ అభినందన వ్యాసం రాయండి.

www.eenadupratibha.net

www.eenadupratibha.net

సమయం: 30 నిమిషాలు | పార్టు – B | మార్కులు: 10

**III. భాషాంశాలు (పదజాలం, వ్యాకరణం)** (10 మార్కులు)

**కింది ప్రశ్నలకు సరైన సమాధానాన్ని గుర్తించి, వాటికెదురుగా ఇచ్చిన బ్రాకెట్‌లలో ఆ సమాధానాన్ని తెలిపే పెద్ద ఆంగ్ల అక్షరాన్ని (A, B, C, D) రాయండి.** $20 \times \frac{1}{2} = 10$

**1.** 'పూరిళ్లు' అనే పదాన్ని విడదీస్తే.... ( )

A) పూర + ఇళ్లు B) పూరి + ఇళ్లు C) పూ + ఇళ్లు D) పూరిళ్లు

**2.** వ్యాకరణ పరిభాషలో వృద్ధులు అంటే? ( )

A) య, వ, ర B) ఐ, ఔ C) ఆ, ఈ, ఏ D) ఇ, ఉ, ఋ

**3.** రుగాగమ సంధికి సంబంధించని పదం ఏది? ( )

A) పేదరాలు B) సంపన్నురాలు C) ధనాశ D) బీదరాలు

**4.** ఇత్తునకు అచ్చు పరమైతే సంధి...? ( )

A) నిత్యం B) బహుళం C) వైకల్పికం D) ఏదీకాదు

**5.** నగరగీతం – అనే సమాస పదానికి విగ్రహ వాక్యం ఏమిటి? ( )

A) నగరం యొక్క గీతం B) గీతమైన నగరం

C) నగరం చేత గీతం D) నగరం వలన గీతం

**6.** నా తెలంగాణ – అనేది ఏ సమాస పదం? ( )

A) ప్రథమా తత్పురుష సమాసం B) షష్ఠీ తత్పురుష సమాసం

C) రూపక సమాసం D) ద్విగు సమాసం

**7.** బహువ్రీహి సమాసానికి ఉదాహరణ? ( )

A) హైదరాబాద్ రాజ్యం B) రెండు కాళ్లు

C) వనజనేత్రి D) రామలక్ష్మణులు

**8.** మా అమ్మ మంచి మాటలు చెప్పింది. ఈ వాక్యంలో విశేషణ పూర్వపద కర్మధారయ సమాస పదం ఏది? ( )

A) మా అమ్మ B) అమ్మ C) మంచి మాటలు D) మాటలు చెప్పింది

**9.** తెలగాణమ్మున గడ్డిపోచయును సంధించెన్ కృపాణమ్ము రా – ఈ పద్య పాదంలోని గణాలు ( )

A) భ, ర, న, భ, భ, ర, వ B) న, జ, భ, జ, జ, జ, ర

C) స, భ, ర, న, మ, య, వ D) మ, స, జ, స, త, త, గ

**10.** IIU గుర్తులు ఏ గణానికి చెందినవి? ( )

A) భ B) ర C) స D) య

**11.** ఆరు ఇంద్ర గణాలు, రెండు సూర్య గణాలు వరుసగా ఒక పాదంలో వచ్చే పద్యం ఏది? ( )

A) తేటగీతి B) ఆటవెలది C) సీసం D) మత్తేభం

**12.** ఈ కిందివాటిలో సరైంది ఏది? ( )

A) తేటగీతిలో ప్రాస ఉంటుంది B) చంపకమాలలో మొత్తం అక్షరాలు 19

C) మత్తేభంలో యతి స్థానం 14వ అక్షరం D) ఉత్పలమాలలో గణాలు – మ, స, జ, స, త, త, గ

www.eenadupratibha.net

**13.** రాజు రివాజులు బూజుపట్టగన్ – ఇందులోని అలంకారం? ( )

A) ఉపమ B) వృత్యానుప్రాస C) ఛేకానుప్రాస D) రూపకం

**14.** నానార్థాల కలయికతో ఏర్పడే అలంకారం ( )

A) శ్లేష B) ఉత్ప్రేక్ష C) అతిశయోక్తి D) స్వభావోక్తి

**15.** చార్‌మినార్ కథలు కేశవస్వామిచే రాయబడ్డాయి. – ఈ వాక్యం ( )

A) కర్తరి B) కర్మణి C) సంశ్లిష్ట వాక్యం D) సామాన్య వాక్యం

**16.** మీరెక్కడి నుంచి వచ్చారు. – ఈ వాక్యం దేనికి ఉదాహరణ? ( )

A) విద్యర్థక వాక్యం B) ఆశ్చర్యార్థక వాక్యం

C) ప్రశ్నార్థక వాక్యం D) సందేహార్థక వాక్యం

**17.** తాను చదువుతానని భూమిక అన్నది – ఇది ఏ వాక్యం? ( )

A) ప్రత్యక్ష B) పరోక్ష C) కర్మణి D) ఏదీకాదు

**18.** సిరి అన్నం తిన్నది. సిరి నిద్రపోయింది. (ఈ వాక్యాలను సంశ్లిష్ట వాక్యంగా మార్చండి). ( )

A) సిరి అన్నం తిన్నది, నిద్రపోయింది.

B) సిరి అన్నం తిని, సిరి నిద్రపోలేదు.

C) సిరి అన్నం తిని, నిద్రపోయింది.

D) సిరి అన్నం తింటూ నిద్రపోలేదు.

**19.** పాదరసం వొల్క పోసినట్లు చెరువు మెరుస్తుంది – ఈ వాక్యంలోని అలంకారం? ( )

A) ఉత్ప్రేక్ష B) ఉపమ C) అతిశయోక్తి D) ఛేకాను

**20.** తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ – ఇది ఏ వాక్యం? ( )

A) సామాన్య B) సంయుక్త C) కర్మణి D) ప్రత్యక్ష

**పార్టు – B సమాధానాలు**

1-B; 2-B; 3-C; 4-C; 5-A; 6-B; 7-C; 8-C; 9-C; 10-C; 11-C; 12-C; 13-B; 14-A; 15-B; 16-C; 17-B; 18-C; 19-B; 20-A.

www.eenadupratibha.net